

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి13 ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 1013 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 63.714 టిఎంసిల నీరు నిల్వఉంది. ఎస్ఎఫ్సికి 350, ఎన్ఎఫ్సికి 650, పెన్నాడెల్టాకు 2800, కండలేరు వరదకాలువకు200 క్యూసెక్కులు వంతున నీటినివిడుదలచేస్తున్నారు. ప్రస్తుతం 98.619మీటర్ల మేరనీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయండి :ఎమ్మెల్యే




**కందుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 15వ తేదీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా నియోజకవర్గ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలైనా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపటం, రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి నీరు ప్రవహించే జీకేఎన్ కాలువ వెడల్పు, గుడ్లూరు మండలం చిన లాటిరిపు గ్రామంలో హార్టికల్చర్ కాలేజీ నిర్మాణం, కందుకూరు పట్టణానికి నార్త్ బైపాస్ మంజూరు, పురపాలక సంఘంలో మౌలిక వసతుల కల్పనపై, నియోజకవర్గ అభివృద్ధి కొరకు కావాల్సిన నిధులపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. మొదటిగా ముఖ్యమంత్రి టీఆర్ఆర్ కళాశాలలోనిహెలిప్యాడ్ ప్రాంతం వద్ద దిగి కోవూరు రోడ్డు మీదుగా దూబగుంట ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం దూబగుంట గ్రామంలో గ్రామస్తులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొంటారు. కందుకూరు పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డు నందు జరుగు బహిరంగ సభలో పాల్గొంటారు. కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూటమి నేతలు పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర పాల్గొన్నారు.

## షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో రెవెన్యూ, పోలీసు పెట్టుబడులే ఎక్కువ

**కావలి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త** షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో అత్యాశకుపోయిన రెవెన్యూ, పోలీసు అధికారులు, పోలీసులు ఎక్కువశాతం పెట్టుబడులు పెట్టినట్లు పెద్దగా ప్రచారం సాగుతుంది. కావలి ముసునూరు మర్రిచెట్టుసంఘం గిరిజనకాలనీలో షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్ నిర్వాహకుడు మహబూబ్ సుభాని భాగోతం రోజురోజుకు కథలుకథలుగా వినిపిస్తున్నాయి. ఈ భాగోతం బట్టబయలుకావడంతో ఓ తహశీల్దారు క్యాడర్‌లో ఉన్న వ్యక్తి భారీగా పెట్టుబడులు పెట్టినట్లు ప్రచారం సాగుతుంది. ఇక పోలీసు అధికారులు, పోలీసు కానిస్టేబుళ్లు పోటీలుపడుతూ పెట్టుబడులు పెట్టినట్లు ఆశాఖ వర్గాల్లో దుమారంలేచింది. పోలీసులు పోటీలుపడుతూ పెట్టుబడులు పెడుతున్నారన్న ప్రచారం దావానలంలా వ్యాపించడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలవారు, వ్యాపారస్తులుకూడా అప్పులుచేసి మరీ ఈ మనీస్కామ్‌లో పెట్టుబడులుపెట్టి ఇరుక్కున్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఈ భారీమోసంపై సీరియస్ అవడంతో కొత్తవారు మోసపోకుండా ఆయన ఆదుకున్నట్లయింది. ఈ షేర్‌ట్రేడింగ్‌మనీస్కామ్‌కు సంబంధించి ఎవరెవరు పెట్టుబడులుపెట్టారో, ఇప్పటిదాక కమీషన్లు, అసళ్లు ఎవరెవరు తీసుకున్నారో అన్న వివరాలు సిద్ధంచేసినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితి ఇలా ఉంటే మీడియా ముసుగులోకొంతమంది తామేమి తక్కువకాదని వారిపాత్ర వారు పోషించినట్లు ప్రచారం సాగుతోంది. అయితే, దాదాపు నాలుగుయేళ్లనుంచి కావలిలో ఇంత భారీఎత్తున మోసం జరుగుతుంటే కాపాడాల్సిన పోలీసులే అక్కడ పెట్టుబడులు పెట్టడంతో దాదాపు 200ల కోట్లవరకు వెళ్లినట్లు తెలుస్తుంది. ఒక్క కావలి, చుట్టుపక్కల ప్రాంతాలవారు పెట్టుబడులుపెట్టి బాధితులుగా మిగిలి లబోదిబోమంటున్నట్లు తెలుస్తుంది. ఇంకా పోలీసులు విచారణ సాగిస్తూనే ఉన్నారు. ఒక్కకావలి మనీస్కామ్‌లో పోలీసు అధికారులు నోరువిప్పితేతప్ప అంతా బయటపడదని ప్రచారం సాగుతుంది.

## కాకర్లకు వినతిపత్రం ఇచ్చిన దాసరపల్లి ప్రజలు



**ఉదయగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని దాసరపల్లి గ్రామ ప్రజలు పలు రకాల పనుల నిమిత్తం అప్పసముద్రం సచివాలయానికి వెళ్లేందుకుఇబ్బందులు పడుతున్నట్లు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ గ్రామ ప్రజలు అప్ప సముద్రం సచివాలయానికి వెళ్లాలంటే రానుపోను వ్యాయప్రయాసలే తప్ప పనులు జరగడం లేదని వాపోయారు. అధికారులు ఉదయగిరిలోని మూడో సచివాలయంలో ఒకదానికి అనుసంధానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జమృత్ బేగం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంత పరిశీలన



**ఉలవపాడు, ఫిబ్రవరి 13, ప్రభా తవార్త** మండలం చాకిచర్ల పంచా యతీ పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లోని ఇంకుడు గుంతలను సీఈఓ జెడ్‌పీపీ విద్యారమ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ ఇంకుడుగుంతలను ని ర్మించుకోవడం వలన వేసవికాలంలో బోరు లో నీటి శాతం ఎక్కువగా పెరుగుతాయని ఆమె తెలిపారు.

## కార్యకర్తలకు అండగా వైకాపా అదినాయకత్వం....



**నెల్లూరు, ఫిబ్రవరి13 ప్రభాత వార్త-విద్య** కూటమి ప్రభుత్వ అరాచకాలో ఇబందులు పడుతున్న తమ పార్టీ కార్యకర్తలకి నాయకులకి పార్టీ అదినాయకత్వం అండగా వుంటుందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిపేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిని అయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నగర పరిస్తులను ఆయనకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై చేస్తున్న అరాచకాలు అన్నింటిని మాజీ ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అందులో భాగంగా నెల్లూరు నగర నియో జకవర్గం 15వ డివిజన్‌లో 10 సంవత్సరాలనుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకోసం ఎంతో శ్రమిస్తూ పార్టీ కార్యక్రమాల్లో ముందుంటున్న బాలకృష్ణారెడ్డి పై తెలుగుదేశం పార్టీ కక్షగట్టి, కోర్టు ఆర్డర్స్ ఉన్న ప్పటికీ ఆయన ఇంటిని నిర్దాక్షణ్యంగా కూల్చి వేయడం జరిగిందనారు. బాలకృష్ణ రెడ్డి అండగా నిలిచేందుకు ఇం దుకు సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ స్టేట్‌లీగల్ సెల్.. సేవలనును వినియోగించుకొని న్యాయ పోరాటం సాగించనున్నామని తెలిపారు

## కొనసాగుతున్న ఇంటర్ విద్యార్థుల ప్రయోగ పరీక్షలు



**నెల్లూరు, ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** జిల్లాలో నాల్గవరోజు గురువారం ఇంటర్ సైన్స్ విద్యార్థుల ప్రయోగపరీక్షలు కొనసాగాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగిన పరీక్షల్లో 2865 మంది హాజరు కావాల్సి ఉండగా 2831 మంది హాజరైయ్యారు. 34 మంది గైర్హాజరైయ్యారు. మధ్యాహ్నం2 గంటల నుండి 5గంటల వరకు జరిగిన పరీక్షల్లో 2936మంది హాజరు కావాల్సి ఉండగా 2848 మంది హాజరైయ్యారు. 88మంది గైర్హాజరైయ్యారు. జిల్లాలోని నారాయణ, బ్రహ్మదేవిలోని నారాయణ, పిడతాపోలూరులోని ఎస్ఆర్, విబిఆర్ జూనియర్‌కళాశాల్లోని 8కేంద్రాలను ఇంటర్‌బోర్డుప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పరిశీలించారు. డివిఈఓ, ఫ్లైయింగ్‌స్వాడ్, డిఈసి సభ్యులు పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు. ఎటువంటి అవకతవకలను పాల్పడకుండా పరీక్షలు జరగాలని ఆర్ఐఓ తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు
- జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్





**కందుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమం సందర్భంగా ఈనెల 15వతేదీన కందుకూరు పర్యటన ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ ప్రాంతాన్ని, వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన ప్రాంతం, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమం జరిగే దూబగుంట ప్రాంతం, పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో జరిగే సభా ప్రాంగణం తదితర పనులను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, నెల్లూరు కార్పొరేషన్ కమీషనర్ సూర్య తేజలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెలిపాడ్ దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలున్న వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాలసుబ్రమణ్యం, ము న్సిపల్ కమీషనర్ కే.అనూష, ఇతర శాఖల ఉన్న తాధికారులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ కాలం నాటి రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం..!

- దీర్ఘకాలికంగా మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించేందుకు త్రీసభ్య కమిటీ ఏర్పాటు
- ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ
- రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** గత 100 సంవత్సరాల కాలం నాటి రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన ఆ సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాలని ఉదయగిరి ఎమ్మెల్యే సుభద్ర తో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సుదీర్ఘంగా చర్చించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సిబ్బంది విధులు, గురించి అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ పత్రాల కోసం వచ్చే అర్జీదారులకు ఒకటి రెండు రోజుల లోపల ధృవీకరణ పత్రాలు అందే విధంగా చూడాలని తెలిపారు. అర్జీదారుల పట్ల గౌరవంగా మెలగాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వాటి పరిష్కారం మార్గాలు చూపాలని తెలిపారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, పరిష్కారం చేయగలిగినవి వెంటనే పరిష్కరించాలని, మిగిలినవి జిల్లా అధికారుల దృష్టిలో ఉంచి , వాటి పక్రియ సరిగా జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత మీ పై ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కూడా కాపాడాలన్నారు. కార్యాలయం సిబంది పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ఎమ్మె ల్యే, బాధితుల నుండి వివరాలను సేకరించి వాటిపరిష్కారం మార్గానికి కమిటీని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాల క్రితం మోషి క్యాస్ట్ కు చెందిన సుమారు 30 కుటుంబాల వారు ఉదయగిరిలో నివాసం ఉంటున్నారు. అన్ని జిల్లాలో వారిని ఎస్సీ క్యాస్ట్ కింద పరిగణలోకి తీసుకొని ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నారు. ఉదయగిరిలో కూడా 2016కు ముందు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలను అందజేశారు. తర్వాత కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో 30 కుటుంబాల వారికి ప్రభుత్వానికి సంబంధించిన ఏ ఒక్క సంక్షేమ పథకం వారికి అందడం లేదు. దీనిపైన సుదీర్ఘంగా చర్చించి ఆర్డీఓ పరిధిలో ఉన్నందున ఫోన్ ద్వారా ఆర్డీఓతో మాట్లాడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, క్యాస్ట్ సర్టిఫికేట్ అందించేందుకు స్థానిక నాయకులు బాధితులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిన, పక్రియ పూర్తి చేయాలన్నారు. అవసరమైనప్పుడు నా మద్దతు కూడా తీసుకొని ముందుగా పోవాలని తెలిపారు. అదే విధంగా మోడల్ కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సంబంధించిన, సమస్యను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు .వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఎమ్మెల్యే వాటిని పరిష్కరించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ హౌసింగ్ సొసైటీ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, ఉదయగిరి బీజేపీ ఇన్‌ఛార్జీ కదిరి రంగారావు, ఉదయగిరి జనసేన ఇన్‌ఛార్జీ కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్‌కే రియాజ్, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ఎస్‌డి సందాని, మేకపాటి మాల్యాద్రి, కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాసులు, నల్లిపోగు రాజా, బొజ్జ నరసింహులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిఘా నీడలో నగరం





**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నగర డిఎస్పి పి.సింధు ప్రియ అధ్వర్యంలో టౌన్ సిఐల సమక్షంలో డ్రోన్ నిఘాతో, నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేసే చర్యలకు నగర పోలీస్ అధికారులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కుపాదం మోపుతూ 48 కేసులు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. అంతే కాకుండా రెండు పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు చేసి 12 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరి వద్ద గంజాయిని గుర్తించి, వారిపై కేసు నమోదు చేసి, అరెస్టుచేశారు. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షించడం ద్వారా గారికి లోపాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు వేగవంతం చేశారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఎవరైన చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి సేవించడం, అమ్మడం, రవాణా చేసే వారు పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టంచేశారు. జిల్లాలో ఇకపై సాంకేతికత సాయంతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు పోలీస్ సిబ్బంది ఈ వినూత్న చర్యలకు శ్రీకారం చుట్టడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మరుగు వలయాల మధ్య ప్రభుత్వ కార్యాలయాలు



**మనుబోలు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో నిత్యం వందల మంది సామాన్య ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి తమ సమస్యలను అధికారులకు విన్నవించుకు నేందుకు వస్తుంటారు. కార్యాలయాలన్ని ఒకే దగ్గర ఉండడంతో ప్రజలు అధిక సంఖ్యలో నిత్యం వస్తువుంటారు. ప్రభుత్వ కార్యాలయాలు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండకపోవడం అధికారులు సైతం స్పందించకపోవడం చర్చనీయాంశం అయింది. ప్రజలకు పరిసరాలు పరిశుభ్రతల పట్ల అవగాహన కల్పించాల్సిన అధికారులే తమ కార్యాలయాలను చెత్త కుప్పలుగా చేస్తుంటే సమస్యలతో వచ్చే ప్రజలు ఇక్కడ మనకు ఏమి న్యాయం జరుగుతుందని గుసగులలాడుతున్నారు. ప్రజలకు వృదా నీరు పోవడానికి కాలువలు ఏర్పాటు చేయాలిసన ప్రభుత్వ అధికారులకు మురుగు నీరు పోయేదానికి మురుగు కాలుకలు లేక పోవడం హాస్యాస్పదంగా ఉంది. వెలుగు కార్యాలయానికి నిత్యం మహిళలు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఆహారంతిన్న తరువాత ,ఇతరత్రా చెత్తను వేసుకునేదని చెత్తకుండి లేక పోవడం వెలుగు కార్యాలయానికి వెలుగు ఇంకా రాలేదేమో అని పరిసరాలుతలపిస్తున్నాయి. ఇలా ప్రభుత్వ కార్యాలయాలలోనే ఇన్ని సమస్యలు ఉంటే ఆ సమస్యలను ఎవ్వరు వచ్చి పరిష్కరిస్తారో అనిఎదురు చూస్తుంటే ఇంకా సామాన్య ప్రజలసమస్యలపరి స్థితి ఎంటి అని పలువురువ్యాఖ్యానిస్తున్నారు. అధికా రులుస్పందించి ముందు ప్రభుత్వకార్యాలయా లలు శుభ్రంగాఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## వైభవంగా వీరాంజనేయస్వామి పునః ప్రతిష్ట



**కలువాయి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఆంజనేయ స్వామి నామస్మరణతో భక్తులు భక్తి పార్వస్యంతో తరి స్తు వీరాంజనేయస్వామి పునః ప్రతిష్టా ,మహాకుం భాబిషేక కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో వేడుకగా నిర్వహించారు. మండలంలోని కుల్లూరు గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్దానం నందు స్వామి వారి గురువారం స్వామి వారి పునః ప్రతిష్ట జరిగింది. ఈ సందర్బంగా నిర్వహి ంచిన పూజా కార్యక్రమాలలో గణపతి పూజా, పంచగవ్యపూజ, ప్రోక్షణ,కార్యక్రమాలు వేకోజామున నిర్వహి ంచారు. అనంతరం నవగ్రహ మన్సు సైక్త హోమాలు, మూల మంత్రహోమాలు నిర్వహించగా గీర్తన్వా సం,దాతు, నివరత్నన్వాసములు, యంత్రస్దాపన, బింబస్దాపన, అష్టబంధనం, ప్రాణప్రతిష్ఠన, కళాన్వా సములు, అనంతరం మహాపూర్ణాహుతి అదే విధంగా మహా కుంభాభిషేకం, నీరాజనం, వంటి మహోత్సవ పూజా కార్యక్రమాలను స్వామి వారి సన్నిధిలో నిర్వహించారు. మద్యహ్నం పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయింత్రం స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. ఈకార్యక్రమాలలో శ్రీ ఇమ్మడి సిద్దరామేశ్వరస్వామి, దివ్యసానిద్యములో నిర్వహించగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం, మాదాసు నళిని ్మ్మ దంపతులు, దేవస్దానం సేవా ట్రస్టు చైర్మన్ చల్లా సీతారాములు, కమల దంపతులు, చల్లా లక్ష్మీప్రసాద్, చల్లా అభిషేక్, అదే విధంగా కమీ టి సభ్యులు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు.

## కలుజు పూడికతీత రైతుల హర్షం



**మనుబోలు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మనుబోలు మండలం వీరంపల్లి వద్ద కలుజు పూడిక తీత గురు వారం టిడిపినాయకులు పచ్చిపాల రామిరెడ్డి ఆద్వ ర్యంలో చేపట్టారు. కలుజు పూడిక తీయడంతో మను బోలు పిడూరు యాచారం తదితర గ్రామాలకు సాగునీరు సాజవుగా అందుతుంది. సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడున్న విషయం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళడంతో ఆయన వెంటనే స్పందించి పూడిక తీత పనులు చేపట్టాలని సూచించారు. దీంతో పచ్చిపాల రామిరెడ్డి ఆద్వర్యంలో వీరంపల్లి వద్ద కలుజు పూడిక తీసి సాగునీరు సజావుగా సాగేందుకు కృషి చేశారు . మనుబోలు మండల రైతులు ప్రజలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి, పచ్చిపాల రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల శ్రీకాంత్‌రెడ్డి, పాడి వినోద్, దుగ్గన, అనిల్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సంగం శాకా గ్రంధాలయాన్ని పరిశీలించిన కార్యదర్శి



**సంగం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** సంగం శాఖా గ్రం ధాలయాన్ని కార్యదర్శి కుమార రాజా ఆకస్మిక తనీఖి నిర్వహించారు. గ్రంధాలయంలో పుస్తకాలను, రికా ర్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయ న మాట్లాడుతుప్రజలు గ్రందాలయాలకు రావాలని ,గ్రంధాలయాని ఆదరించాలని ఆయన కోరారు. సం గం శాఖా గ్రంధాలయాన్ని చూసి ఆయన సంతృప్తి వ్య క్తం చేశారు. ఈకార్యక్రమంలో లైబ్రరియన్ రవీంద్రరెడ్డి తదితరులున్నారు.

## పంచాయితీ ఆదాయాలు పెంచండి



**సంగం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** సంగం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శలతో ఆత్మకూ రు డిఎల్‌పిఓ నయిం తాజ్ హసన్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్బంగా ఆయన కార్యదర్శలకు పలు సూచనలు చేశారు. పంచాయి తీకి ఆదాయాన్ని పెంచే విధంగా కార్యద ర్శలు కృషి చేయాలని అన్నారు. ఇంటి పన్నులు, స్వర్ణ పంచాయితీ తదితర అంశాలపై పంచాయితీ కార్య దర్శలకు పలుసూచనలు చేశారు. ఈనెల 15 నాటికి చెత్త సంద కేంద్రాలు ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శలు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామ పంచాయితీ దండిగుంట: ఎంపీడీవో



**విడవలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మం డలం దండిగుంట గ్రామ పంచాయతీని కొడవ లూరు ఎంపీడీవో సుబ్బారావు మరుగుదొడ్లు నిర్వ హణపై పరివేక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ ఎస్ పిసి షెడ్డులను, అంగన్వాడి, పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్ల వాడకం పని తీరుపై, సైడ్ కాలువల పరిశీలించ ిడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డి సాయి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరిత, పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి, ఎంఆర్ సి మనోజ్ కుమార్, గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ, శ్రీధర్, కాగోలు మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాల ఎక్కడ?



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పశు వైద్యశాల కంపచట్లతో నిండిపోయి రైతులకు జాడ తెలియక అనేక ఇబ్బం దులను ఎదుర్కొంటున్నామని ఆరోపిసు ్న్నారు. ఎన్నో ఏళ్ల తరబడి పశువై ద్యశాల భవనం అసంపూర్ణంగా ఉండ డమే కాక వర్షాకాలం వైద్యశాలకు వెళ్లే దారి చిత్తడైపోతుంది. దానితో రైతన్నలు పశు వైద్యశాలకు వెళ్లాలంటే అనేక తిప్ప లు తప్పవు, మూలిగే నక్క పై తాట ికాయ పడినట్లు సామెతగా వైద్యశాల ఎదురుగా స్మశాన వాటిక దానికి తోడు ముళ్ళ చెట్లు కమ్ముకుపోయి రైతన్నలకు దర్శనమిస్తుందని ఆవేదన పడుతున్నారు. కంప చెట్లు కమ్ముకపోవడం వలన విషపురుగుల మద్య రైతులతో పాటు, వైద్య అధికారులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి అవసరమయ్యే నిధులను కేటాయిస్తూ అభివృద్ధి చెందుతున్నాయి. పశు వైద్యశాలను పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయమని ఇకనైనా జిల్లా ఉన్నతి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## దత్త సాయినాధునికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ దత్త సాయి నాధునికి గురువారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, పాలాభిషేకం, హోమా పూజా కార్యక్రమాలు అర్చకులు మధు స్వామి ఆధ్వర్యంలో చేయడంతో భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలకు ఉదయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## అసంఘటితరంగ కార్మికుల ఉచితనమోదుపై అవగాహన




**కావలి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :** అసంఘటిత కార్మికుల ఉచితనమోదుపై ఆర్టీఓ సుధాకర్‌రెడ్డి అవగాహన కల్పిం చారు. గురువారం కావలి పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఈ అవగాహన సదస్సు జరిగింది. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్బంగా కార్మికులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై వివరించారు. ఈ సమావేశంలో మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు, అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, కావలి ఒన్‌టౌన్ ఎస్ఐలు సుమన్, జమాల్, లేబర్‌శాఖకు సంబంధించిన రమేష్‌లు పాల్గొన్నారు. లారీ అసోసియేషన్ అధ్యక్షుడు మండలి వెంకటకృష్ణారావు, ఉపాధ్య క్షుడు వింతా రంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో లారీ డ్రైవర్లు, ఈఐబి డ్రైవర్స్, ఆటోడ్రైవర్లు, టాక్సీడ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎస్‌డబ్ల్యుపిసిని సందర్శించిన అధికారులు



**ఆత్మకూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** మండలం లోని కరటంపాడు ఎల్‌టిసి ఎస్‌డ బ్ల్యుపిసిని , బిబిరువెళ్ళ ఎస్‌డబ్ల్యుపిసిని ఆత్మకూరు డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ నయిమ్ తాజ్‌హసన్, విస్తరణాధికారి డేవిడ్, మండల రీసోర్స్ కో-ఆ ర్డినేటర్ బ్రహ్మ య్యలు గురువారం పరిశీలించారు. ఈ కార్యక్ర ్మంలో రెండు పంచాయతీల సర్పం చ్‌లు, కార్య దర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాందీషాపు వద్దంటూ వినతి



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని కెనరాబ్యాంక్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న బ్రాందీషాపును తమ ప్రాంతంలోఏర్పాటు చేయవద్దంటూ ఆ ప్రాం తవాసులు గురువారం తహసిల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జనవాసంలో బ్రాందీషాపు ఏర్పాటు చేస్తే అక్కడ నివాసం ఉండేమహిళల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అక్కడ నివాసాలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలైన బ్యాంక్, పోస్టఆఫీస్, స్కూల్‌స ఇతర కార్యాలయాలున్నాయని బ్రాందీషాపు ఏర్పాటును ఆపాలంటూ తహసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సయ్యద్ అక్బర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు శిక్షణా తరగతులు



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఎపిఎంఎస్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్‌బీ .- పడాయిబీ అనే కార్యక్రమంపై మూడురోజులపాటు జరి గే శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత అధ్యక్షతన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్స్‌గా శిక్షణాధికారులుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పి.విజయలక్ష్మి ,జి.కస్తూరిలు అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణనందించారు. పుట్టిన బిడ్డ నుండి ఆరుసంవత్సరాల బిడ్డ వరకు ఉండే పిల్లల ఇంటి వద్ద ఉండే పిల్లలకు పోషణ ఇసిసి ప్రీస్కూల్ యాక్టివిటీస్‌పై మూడురోజులు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని పోషణబీ పడాయి బీ అనేపథకాన్ని పిల్లలకు ఏవిధంగా అందించాలి అనేదానిపై ఈ శిక్షణా తరగతులు జరుగుతున్నట్లు సూపర్‌వైజర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని 52మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు డిపో మేనేజర్‌ను కలిసిన బీజేపీ నాయకులు



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :** ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు రెండో డిపో మేనేజర్ శివశంకర్ యాదవ్‌ని బీజేపీ ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు, సీహెచ్ గాంధీ, భక్తాని వికాస్, బుడం శ్రీనివాసులు గురు వారం కలిశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రింగ్ రోడ్డు సర్వీస్ విషయం గురించి మాట్లాడారు. సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో సోమవారం నుండి రింగ్‌రోడ్ సర్వీసు నడుస్తున్నట్లు డిపో మేనేజర్ తెలియజేశారు.

## పీఎంఎస్‌ఎంఏని సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త-వైద్యం :** ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం అమలుకు ప్రతి ఒక్కరూ తోడ్పాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంగళరావు నగర్ యుపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పి. రీనాభారతి కోరారు. ఎన్బిటి కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రీనా భారతి మాట్లాడుతూ ప్రతి నెల రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి నెలలో భాగంగా ఈనెల 11,13వతేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా మాతా, శిశు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని, గర్భిణీ స్త్రీల ముందస్తు గుర్తింపు అనగా 12 వారాలలోపు గుర్తించడం వారికి గర్భస్థ కాలంలో రెండు టీ, డి కాలను సకాలంలో అందించడం, అవసరమైన అన్ని పరీక్షలు అనగా రక్త, యూనిన్ పరీక్షలు , అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని, గర్భస్థ కాలంలో ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు, పోలిక్ మాత్రలు ఉచితంగా అందించడం, కాన్పు కొరకు హాస్పిటల్ గుర్తించి ముందుగా 108 అంబులెన్స్ ద్వారా తరలింపు వరకు వైద్యాధికారి క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పర్యవేక్షణలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీహెచ్‌పీ అధ్యక్ష కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, ఏఎన్ఎం అమరావతి, సూపర్‌వైజర్ జయలక్ష్మీ, ఆశా వర్కర్స్ గాయత్రి, మల్లేశ్వరి, భువనేశ్వరి పాల్గొన్నారు.

## మఖ్యమంత్రికి లేఖ రాసిన మిడతల



**నెల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ బహిరంగ లేఖ రాశారు. జలవనరుల శాఖ ప్రభుత్వ సాంకేతిక సలహాదారు కన్నయ్య నాయుడు సోమశిల డ్యామ్‌ను పరిశీలించి డ్యామ్ గేట్లు రోప్‌లు దెబ్బతిన్నాయి. సాంకేతిక సిబ్బంది లేరని, ఇలాగైతే తుంగభద్ర డ్యామ్‌కు పట్టిన గతే అని అధికారులను హెచ్చరించారు. వాస్తవానికి సోమశిల కండలేరు రాళ్లపాడు ప్రాజెక్టులలో ఇవే సమస్యలు నెలకొని ఉన్నాయి. జిల్లాలోని అన్ని చెరువులు పంట కాలువల నిర్వహణకు సాంకేతిక సిబ్బంది లేరని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంజలవనరుల నిర్వహణకు నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. సాంకేతిక సిబ్బంది లాక్ ఆపరేటర్లు గేట్ ఆపరేటర్లు లస్కర్లు ఇలాంటి ఉద్యోగాలు ఉమ్మడి జిల్లాలో 1000 కి పైగా ఖాళీలు ఉన్నాయని, ప్రభుత్వం కీలకమైన ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిధులు విడుదల చేయకుండా అధికారులను బాధ్యులను చేస్తే సరిపోదని నిధులు కేటాయించాలని ఉద్యోగాలు భర్తీ చేయాలని రమేష్‌లేఖలో పేర్కొన్నట్లు తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలలో చేపట్టిన గృహ నిర్మాణాలలో భారీ అవినీతి చోటు చేసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ కమిటీ విచారణ జరిపినా అందులో పారదర్శకత లేదు. నెల్లూరు కొడ్లపూడి లేఅవుట్ 1 కోటి 59 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు 17-10-2022 న అప్పటి విజిలెన్స్ అధికారులు ఎండీ కార్యాలయంలో నివేదికను సమర్పించారు. అయితే అవినీతిపరులను కాపవడటం కోసం దుర్వినియోగం అయిన మొత్తం 1 కోటి 59 లక్షల ను కేవలం 5 లక్షల 42081 రూపాయలుగా ఎండీ కార్యాలయంలో మార్చేశారు. ప్రస్తుత విజిలెన్స్ అధికారులు గృహాలు పొడవు వెడల్పు లాంటి ఫిజికల్ ఫ్రోగ్రాం మాత్రమే చేపట్టారన్నారు. అందులోనూ 110 కోట్లు అవినీతి జరిగిందని నివేదిక ఇచ్చారు. వాస్తవానికి వినియోగించిన స్టీల్ సిమెంటు ఫౌండేషన్ లోతు లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోలేదు. మీరు ముఖ్యమంత్రిగా నియమించిన విజిలెన్స్ కమిటీ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా దర్యాప్తు జరిపారన్నారు. వాస్తవాలు వెలుగులోకి రావడం కోసం ఉదాహరణగా కొండ్లపూడి లేఅవుట్‌ను యూనిట్‌గా తీసుకొని సీఐడీ అధికారుల చేత సమగ్ర దర్యాప్తు జరిపించాలని రమేష్ డిమాండన చేశారు. హౌసింగ్ ఎండీ కార్యాలయంలో సంపూర్ణ ప్రక్షాళన జరపాలి, సీఐడీ లోతుగా దర్యాప్తు జరిపి అవినీతి సొమ్మును రాబట్టాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ ద్వారా రమేష్ కోరారు.

## 17న ధర్నాను జయప్రదం చేయండి



**ఉలవపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ (సీఐటీ యు) ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమస్యలపై అన్ని ప్రాజెక్టు కేంద్రాల్లో ధర్నాలు చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు సీఐటీయు జిల్లా నాయకులు జి.వెంక టేశ్వర్లు, జీవీబీ కుమార్, అంగన్‌వాడీ నాయకులు సీహెచ్ ఇందిరాదేవి, లతారెడ్డి నాయకత్వంలో 17వ తేదీ ధర్నా నోటీసు సీడీపీఓ అరుణకు అందేశారు .ఈ సందర్బంగా వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను నాయకులు పత్రికలకు తెలియజేశారు .కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్‌వాడీలకు వర్తింపచేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేస్తూ జీవో విడుదల చేయాలని, అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా మార్పు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, గత ప్రభుత్వం హౌస్ ఓల్డ్ సర్వేలో అంగన్‌వాడీ ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా తప్పుగా నమోదు చేసి, గౌరవ వేతనం రూ.12వేలు రూపాయలు, ప్రభుత్వ ఉద్యోలుగా అని నమోదు చేసినందున ఆయాలు చాలా తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి ఎస్సీ, ఎస్టీలకు కరెంటు బిల్లులు వస్తాయన్నారు. ఉచిత గ్యాస్ అందడం లేదని, వారి పిల్లలకు తల్లికి వందనం రావడం లేదని తదితర సమస్యలపై జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈనెల 17న ఉలవపాడు లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసు వద్ద జరిగే ధర్నాలో వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకులు సీహెచ్ ఇందిరా దేవి, వాకా లతా రెడ్డి కోరారు.

## ఉరివేసుకుని యువకుడు మృతి

**ఉలవపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఉలవపాడులోని పాత రైల్వే రోడ్డుకి చెందిన దొడ్డక శివకృష్ణ(37) ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మరణించారని ఉలవపాడు పోలీసులు గురువారం తెలిపారు. శివకృష్ణ భార్య లక్ష్మీ ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు నమదు చేశామని పోలీసులు తెలిపారు. శివకృష్ణ ఇంటి అవసరాల నిమిత్తం బయట వారి వద్ద అప్పులు చేసి అప్పులు బాధ భరించలేక తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యానాది ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ



**వింజమూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి ప్రధాన కేంద్రం వింజమూరులో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి స్థానిక ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ పోషణ 2.0 కార్యక్రమం అంగన్‌వాడీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప ్డుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త శిక్షణలో తెలుసుకున్న విషయాలను కేంద్రాలలో పాటించాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ షేక్ షకీలా సుజాతలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పిల్లల్లోని సామాజిక భౌతిక, సంస్కృతిక కళాత్మక, భాష అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం వంటి అంశాలతో బోధించాలన్నారు. మహిళ, శిశు అభివృద్ధి శాఖఆదేశాల మేరకు పోషణ్ బి పడాయి బి ను అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో తెలుసుకున్న విషయాలను కేంద్రంలో పాటించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణతో పాటు విద్య అందించడమే లక్ష్యమన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి బిడ్డకు ప్రతి రోజు కనీసం రెండు గంటల పాటు ప్రీ స్కూల్ బోధన అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యత గల మౌలిక సదుపాయాలు ఆట పరికరాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు




**ఆత్మకూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని అంగన్ వాడీ కార్యకర్తలకు ఆత్మకూరు ప్రాజెక్ట్ సిడిపిఒ సునీలత ఆధ్వర్య ంలో గురువారం శిక్షణా కార్యక్ర ్మాన్ని నిర్వహించారు. ఈ సంద ్ర్భంగా సిడిపిఒ సునీలత మాట్లాడు తూ పోషణ్‌బీ-పడాయి బీ కార్యక్ర ్మం పై అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పోషణ్‌బీపడాయి బీ కార్యక్రమాన్ని 2023 మే10న కేంద్ర మంత్రి స్మ ృతి జుబేరిఈరాని ప్రారంభించారన్నారు. 0-6సంవత్సరాల పిల్లల పోషణస్థాయిని పెంచేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఇందులో నవచేతన, ఆధార్‌షీలా అనే కార్యక్రమాల్లో భాగంగా 0-3సంవత్సరాల పిల్లల తల్లులకు అంగన్‌వాడీ కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా పోషణ స్థాయి గురించి అవగాహన కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందజేస్తున్న బాలామృతం మీద తల్లులకు అవగాహన కల్పించి వారికి రోజూ అందించే 100గ్రాములను ఏసమయంలో ఎంత మోతాదులో ఏవిధంగా తయారు చేసి అందించాలో తెలియజేయాలన్నారు. ఈ వయసులో చిన్నారులో 80శాతం మేదడు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆధార్‌షీలా కార్యక్రమం ద్వారా 3-6 సంవత్సరాల చిన్నారులకు పోషణస్థాయి తదితరాల గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తారన్నారు. ఆట పాటల ద్వారా చిన్నారులకు స్థూలకండరాల అభివృద్ధి, భావోద్వేగాభివృద్ధి మేధాభి వృద్ధి, సామాజికాభివృద్ధి, స ృజనాత్మకత తదితరాలను అభివృద్ధి పెంపొందించాలన్నారు. ఈఆర్‌పిలుగా సూపర్‌వైజర్లు ఎం.నారాయ ణమ్మ, ఎం.రత్నమ్మ, సురేఖలు కార్యకర్తలకు శిక్షణనందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు వాడకంపై పరిశీలన :ఎంపీడీవో



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మం డలం ఆలూం ్పపాడు ఆదర్శ పంచాయతీలో జరిగిన ప్రభుత్వ భవనాలలో నిర్మించిన మరుగు దొడ్లను గురువారం విడవలూ రు ఎంపీ డీవో నగేష్ కుమారి పరిశీలన చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి, పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్ల వినియోగంపై పరిశీలించి ఎస్ డబ్ల్యూ ఎస్ పి సి షెడ్లను పర్యవేక్షించామన్నారు. ఈఓపిఆర్డి మస్తాన్ ఖాన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, ఎం ఆర్ సి సురేష్, పంచాయతీ కార్యదర్శి సీనయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ భీ పడాయి భీ అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



**విడవలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రం జడ్పీ హైస్కూల్లో అంగ న్వాడి కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ విడవలూరు, ఊటుకూ రు సెక్టార్ల సూపర్వైజర్లు రమణి, సుమిత్ర ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పోషణ, విద్యా, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు సమ గ్రాభివృద్ధికి సంబంధించి రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతున్న క్రమంలో మొదటిరోజుగా ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ వెంకటేశ్వర్లు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కావలిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డునందు గురువారం శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి మున్సిపల్ కమీషనర్ పాల్గొనడం జరిగింది. అనంతరం 10వ వార్డు టిడిపి నాయకులు వల్లేరు వెంకటకిరణ్‌కుమార్, లాయర్ వెంకటేశ్వర్లు,సుకుమార్, తదితరులుపాల్గొని మాట్లాడారు. స్వచ్ఛఆంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియచేయడం జరిగిందన్నారు. వార్డులో డ్రైనేజిలు, వార్డు సమస్యలు మున్సిపల్ కమీషనర్‌కు వివరించడం జరిగిందన్నారు. 10వ వార్డును పైలెట్‌వార్డుగా ప్రకటించినందుకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించాలని అవగాహన ర్యాలీ



**పొదలకూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పొదల కూరులో గురువారం హెల్మెట్ ధరించాలని పోలీసులు పట్టణంలోని సీనియర్ సిటిజెన్లు, పాత్రికేయులు ర్యాలీ నిర్వహించారు. పొదలకూరు సిఐ శివ రామకృష్ణారెడ్డి ఎస్సై హనీఫ్ లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద నుంచి రాంనగర్ సెంటర్ వరకు అక్కడి నుంచి సంఘం రోడ్డు కోడలి వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టూ వీలర్ నడిపే వారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని 18 సంవత్సరముల వయసులోపు ఉన్న పిల్లలకు పెద్దలు బైకులు ఇవ్వద్దని అన్నారు. కారులోని వారు సీట్ బెల్ట్ వేసుకోవాలన్నారు. అతివేగంగా ప్రయాణించకూడదని అన్నారు. రోడ్డు ప్రమాదంలో దెబ్బలు తగిలితే వెంటనే మనం 108కు ఫోన్ చేయాలని మనకు తెలిసిన ప్రథమ చికిత్స అందించాలని, అటువంటి వారిని సాక్షులుగా పరిగణించడం కోర్టుల చుట్టూ తిప్పడం జరగదని అన్నారు. టెక్నాలజీ పెరగడంతో అనేక నేరాలు జరుగుతున్నాయని ఆర్థిక స్తోమత కలవారు తమ ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పొదలకూరు పంచాయతీ బస్టాండ్‌లో పరిధిని దాటి దుకాణాల వారు ముందుకొస్తే చర్యలు తీసుకుంటామని పబ్లిక్‌కు ఇబ్బంది లేకుండా తమ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు పోలీస్ స్టేషన్లో పలువురికి హెల్మెట్లు సీఐ శివ రామ కృష్ణారెడ్డి ఎస్సై హనీఫ్‌లు అందజేశారు.

## ఫోషన్ భీ పదాయ్‌భీపై అంగన్‌వాడీలకు శిక్షణ



**జలదంకి, ఫిబ్రవరి13, ప్రభాతవార్తః** చిన్నారుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రవేశపెట్టిన ఫోషన్ భీ పదాయ్ భీ పథకంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువార జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైం ది. మండలంలోని మూడు సెక్టారుల అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్న ఈ శిక్షణను వింజమూరు ఐసిడిఎస్ సిడిపిడి పద్మజాకుమారి ప్రారంభించారు.ఈసందర్భంగా సిడిపిఒ మాట్లాడుతు అంగన్‌వాడి కేంద్రాలను పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండ విద్యను అందించే కేంద్రాలుగా మార్చడం ఈపథకం మొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈసిసిఈ విధానం ద్వారా ప్రవేశపెట్టబడిన మార్పులద్వారా ప్రతి బిడ్డకు రోజూ కనీసం రెండుగంటలపాటు అధిక నాణ్యతగల ప్రీ స్కూల్ బోధన అందించబడుతుందన్నారు. అందులో భాగంగా అంగన్‌వాడి వర్కర్లకు సమగ్ర శిక్షణ మూడురోజుల పాటు నిర్వహించబడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు హైమావతి, రాజేశ్వరి, అరుణలతో పాటు అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ పోషన్ భీ - పడాయి భీ శిక్షణా తరగతులు



**బుచ్చి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో సూపర్ వైజర్లు వి.శంకుతల, కె. ఉమా నేతృత్వంలో అంగన్‌వాడీ భీ- పడాయి భీ శిక్షణా తరుగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం మూడు రోజులు పాటు జరుగుతుందని వారు తెలిపా రు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో రిజిష్టేషన్, ప్రీటెస్టు నిర్వహించారు. పోషన్ భీ-పడాయి భీ యొక్క ఉద్దేశం, లక్ష్యాల గురించి వివరించారు. " ఈసిసిఈ " దే గురించి, పిల్లల 5 అభవృద్దుల గురించి, టిఎల్ఎం గురించి, అంగన్ వాడీ కేంద్రంలో 4 కార్నర్స్ గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో 12 సెషన్స్, 40 యాక్టివిట్స్ ఉంటాయి. రోజుకు 4 సెషన్స్ గురించి, 15 యాక్టివిట్స్ గురించి చెప్పడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగు ఎంఇఒ -2 రత్నం, డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ మస్తానయ్య పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బిట్రగుంట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**బోగోలు మండలం విశ్వనా థ రావుపేట కు చెందిన ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ గోపిశెట్టి హరిబాబు-ఉమా దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి. హరిబాబు దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బోగోలు కుమ్మరి వీధి కు చెందిన టిడిపి సీనియర్ నేత మేకల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. .బేతనియపేట లో కూడా టిడిపి పార్టీకి చెందిన గోకుల శిరీష అనారోగ్యంతో మృతిచెందటంతో ఆయన వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి . కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోవూరుపల్లి గ్రామానికి చెందిన టిడిపి పార్టీకి చెందిన ఖాదర్ బాషా అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## విడవలూరులో ఇళ్ల తొలగింపుకు రీ సర్వే



**విడవలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన విడవలూరు గ్రామం లో రోడ్డు ప్రక్కల ఉన్న ఇళ్లను తొల గింపుకు పై కోర్టు నోటీసులు జారీ చేయ డం జరిగింది. ఇందులో భాగంగా జి ల్లాఅధికారుల ఆదేశాల మేరకు తహ సిల్దార్ కార్యాలయం నుండి సినిమా హాల్ సెంటర్ వరకు ఆర్ అండ్ బి ఇరువైపులా ఉన్న దుకాణాలకు, ఇళ్లకు సర్వే చేస్తూ గుర్తింపు మార్కు వేశారు. గతంలో చేసిన సర్వే తప్పిదాలు ఉన్నాయని ఫిర్యాదుల మేరకు రీ సర్వే చేయడం జరిగిందని తాసిల్దార్ కె.చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య వోలు సత్యం రెడ్డి, మండల సర్వేయర్ మస్తాన్ భాష, ఆర్ అండ్ బి ఇన్స్పెక్టర్ రాధాకృష్ణారెడ్డి, ఆర్ఐ అబ్దుల్ సలాం, గ్రామసర్వేర్లు ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## పలువివాహాల్లో నూతనవధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త** కావలి ముసునూరులోని శ్రీదేవి కన్వర్షన్‌హాల్‌లో పోకూరు కృ ష్ణారెడ్డి, ఈశ్వరమ్మ దంపతుల కు మారుడు రాజశేఖర్‌రెడ్డి వివాహ కార్యక్రమంలో గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి విచ్చేసిన వారందరిని పలుకరించారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

**-కెవిఆర్ కళ్యాణమండపంలో...**కావలి సమీపంలోని జమ్మలపాలెం కెవిఆర్ కళ్యాణమండపంలో ముచ్చాల దేవేంద్రరెడ్డి, మనోజ దంపతుల కుమార్తె దివ్యశ్రీ వివాహానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వెళ్లారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**-బృందావనం కాలనీలో...**కావలి బృందావనంకాలనీ కళ్యాణమండపంలో కావలి పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్రవ్యాపారి కృష్ణం హరిప్రసాద్, శైలజ దంపతుల కుమార్తె రాగపవిత్ర వివాహంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**-ఆనెమడుగు పంచాయితి ఆకుతోట గిరిజనకాలనీలో...** కావలి రూరల్ మండలం ఆనెమడుగు పంచాయితి ఆకుతోట గిరిజనకాలనీలో టిడిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, సుభాషిణి దంపతుల కుమారుడు రవి వివాహకార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర పౌష్టికాహారాన్ని అందించాలి



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు సమగ్ర పౌష్టికాహారాన్ని అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి తెలిపారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో పోషణ్‌బి పదాయి బి అనే కార్యక్రమంపై గురువారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను కూడా అందించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా చిన్నారులకు గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. కేవలం పౌష్టికాహార లోపం కారణంగా అనేక మంది గర్భవతులు కాన్పుల సమయంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పొట్టుకుని గర్భవతులు తప్పనిసరిగా పాలు, గుడ్లు, ఆకుకూరలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా సమపాళ్లలో తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, ఐసీడీఎస్ సూపర్‌వైసర్లు రాధిక, ప్రసూన, ప్రమీలలు పలు సూచనలు చేశారు.

## కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** నెల్లూరులోని కృషీ విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 14వ తేది శుక్రవారం జరిగే కిసాన్ మేళా కార్యక్రమాన్ని కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ ఈ కిసాన్ మేళాలో శాస్త్రవేత్తలు ఉంటారని, నూతన వరి వంగడాలు, ధాన్యం రకాలు , సాగులో వస్తున్న మెళుకువలు, ఖర్చు తగ్గించడం ఎలా అనే విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహప కల్పింస్తారని ఇటువంటి అవకాశాన్ని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## ఈ శ్రమ్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్‌లో కార్మిక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఈ పథకానికి సంబంధించి కార్మిక శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ పథకం చేరే ప్రతి కార్మికునికి 12 అంకెల గల ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ కారునడ ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక బద్రతా పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వారికి అందుతాయన్నారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికునికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ప్రమాదం జరిగి మరణించినా, అంగవైకల్యం చెందినా 2 లక్షల వరకు ప్రమాద బీమా వారికి అందుతుందన్నారు. ముఖ్యంగా ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 50 సంవత్సరాల వారు అర్హులన్నారు. ఈ శ్రమ్ పోర్టల్‌లో దీనిని నమోదు చేసేందుకు ఈకేవైసీ కలిగిన ఆధార్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్ నోంబర్, బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండాన్నారు. ఈ నమోదు కార్యక్రమాన్ని సచివాలయాల్లో గానీ, పోస్టాఫీస్‌లో గానీ నమోదుచేసుకోవచ్చున్నారు. నమోదు చేసుకున్న వెంటనే వారికి 12 అంకెల గుర్తింపు గల యూనివర్సల్ ఐడింటిఫికేషన్ నెబంర్ వస్తుందన్నారు. ఈ నమోదుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** దీర్ఘకాలిక రోగాలతో బాధపడి ఇంటి దగ్గర ఉండే రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం-3లో గురువారం ఎఫ్ఈసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని రోగులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## కంప్లెక్స్ స్థాయి ప్రత్యేక సమావేశం



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త** : కోవూరులోని మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో గురువారం కాంప్లెక్స్ స్థాయి ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రహీమ్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు రానున్న విద్యాసంవత్సరంలో ఉండవని, వీటి స్థానంలో ప్రైమరీ ప్లస్ , ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు మాత్రమే ఉంటాయన్నారు. ఇప్పటికే ఈ 117 జీవోకు సంబంధించి కాంప్లెక్స్ స్థాయి ప్రధానోపాధ్యాయులతో చర్చించి వారి అభిప్రాయాలను కూడా సేకరించడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీలో ఒక మోడల్ పాఠశాల ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యాశాఖ సూచించిందని, దానిపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## దాసరికొండయ్య భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్ర కోట గ్రామంలో టిడిపిపార్టీకి చెంది న దాసరి శ్రీనివాసులు తండ్రి దాసరికొండయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గురు వారం ఆయన నివాసానికి వెళ్లా రు. భౌతికాకాయాన్ని సందర్శించి, పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని పొదుపు గ్రూపులకు సంబంధించి 2014 డిసెంబర్ 31 వరకు ప్రతి పొదుపు గ్రూపుకు సంబంధించి డేటాను లోకోస్ యాప్‌లో నమోదు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని రిసోర్స్ పర్సన్ ఖాజామస్తాన్ తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర సమావేశ మందిరంలో గురువారం లోకోస్ యాప్‌పై వీవోఏలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపులు వివిధ పథకాల ద్వారా సేకరించిన రుణాలను సైతం ఈ లోకోస్ యాప్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. గతంలో కేవలం మన రాష్ట్రానికే పరిమితమై ఉన్న ఈ పొదుపు గ్రూపుకు సంబంధించిన మొత్తం వివరాలు ప్రస్తుతం లోకోస్ యాప్ ద్వారా బారతదేశం అంతటా విస్తరించిందన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం సుబ్బరాజు వీవోఏలకు లోకోస్ యాప్‌కు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, రాము, చైతన్యబాబు, శోభ, వీవోఏలు ఉన్నారు.

## గుండె పోటుకు అత్యవసర పరిస్థితుల్లో సీహెచ్‌సీలో అందుబాటులో ఇంజక్షన్లు



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటుకు సంబంధించి అత్యవసర పరిస్థితిలో స్టెమీ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఆస్పత్రికి వచ్చే రోగులకు ఈ స్టెమీ ఇంజక్షన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎవరికైనా గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే మొదటి గంటలోనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా రోగికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 45 వేలు విలువ చేసే టెన్ ప్లస్ ఇంజక్షన్‌ను ఉచితంగా అందించి రోగి ప్రాణాలను ప్రాథమికంగా కాపాడేందుకు తమ వంతుగా చర్యలు తీసుకుంటామన్నారు. రోగికి ప్రాథమిక చికిత్స అనంతరం 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రికి రోగిని తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గుండెపోటు వచ్చిన రోగికి మొదటి గంట మాత్రమే అత్యంత కీలకమని ఈ సందర్భంగా రోగులకు సూచించారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, దీనిని కోవూరు పరిసర ప్రాంత ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, హెడ్ నర్సు , ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ప్రధానమంత్రి సూర్యఘర్ ఎంతో ఉపయోగకరం



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులు తమ ఇంటి పై కప్పు పై సోలార్ పలకలు పెట్టుకుంటే ఉత్పత్తి దారుడుగా మారి కరెంటు ఉత్పత్తిపై అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని, దీనిని విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో గురువారం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్న వినియోగదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ అందజేస్తుందన్నారు. ఈ సోలార్ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఉత్పత్తితో పాటు తమకు ఆదాయాన్ని ఘననీయంగా పెంపుదల చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ప్యానెల్‌కు 30 వేలు, 2 కిలో వాట్‌కు 60 వేలు, 3 కిలో వాట్‌కు 78 వేలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో రూరల్ ఏఈ గిరిధర్, వివిధ సోలార్ కంపెనీల వెండర్స్, వినియోగదారులు ఉన్నారు.

## బాధితులకు అండగా జనసేన



**కోవూరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్త** : కోవూరు మండల పరిధిలోని గుమ్మలదిబ్బ గ్రామంలో ఇటీవల కాలంలో మనీ ల్యాండింగ్ కారణంగా అనేకమంది ఊరు వదిలి వెళ్లిపోవడం, ఆత్మహత్యలు కూడా చేసుకునే పరిస్థితి నెలకొందని, ఇటువంటి విషయాల పట్ల జనసేన పార్టీ బాధితులకు అండగా ఉంటుందని, జనసేన నియోజకవర్గ నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ మేరకు గుమ్మలదిబ్బ కొత్త కాలనీ బాధితులు గురువారం కోవూరు ఎస్సైకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త కాలనీలో ప్రధానంగా గిరిజనులను ఆసరాగా చేసుకుని వారి అవసరాల నిమిత్తం డబ్బు అందిస్తూ కొంతమంది ఈ ప్రాంతానికి చెందిన వారు గ్రూపుగా ఏర్పడి నూటికి 40 రూపాయల నుంచి 50 రూపాయల వరకు వడ్డీ వస్తూ వారిని బలవంతంగా ఈ ఊబిలోకి దింపుతున్నారన్నారు. అదేవిధంగా కొంతమంది మైనర్ బాలికలను క్యాటరింగ్ పేరుతో పంపుతూ కొంతమందిని బలవంతంగా వ్యభిచార వృత్తిలో కూడా దింపుతున్నారన్నారు. వీరికి భయపడి అనేకమంది ఇప్పటికే ఇళ్లు, ఇంటి స్థలాలు వదులుకుని వలస పోతున్నారన్నారు. గతంలో సూరిబాబు అనే వ్యక్తి ఈ మనీ ల్యాండ్రింగ్ భరించలేక ఆత్మహత్య కూడా చేసుకున్నాడన్నారు. ఇటువంటి బాధితులకు జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఈ మనీ ల్యాండ్రింగ్ జరుపుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఎస్సై కోరారు. వీరిచ్చే అధిక వడ్డీలు కట్టలేక అనేకమంది తమ ఇళ్ల స్థలాలను, ఇళ్లను కూడా వీరికి దారాధత్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పండిందన్నారు. ఇటువంటి వారి దౌర్జన్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు మల్లికార్జున, బాబి, పవన్, మురళి, అనిల్, విజయకుమార్, మహేష్, శివ, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో చిన్న తరహా నీటి వనరులపై అవగాహన



**చేజర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** తాహసిల్దారు కార్యాలయంలో చిన్న తరహా నీటి వనరుల గణనపై గురువారం తహసిల్దారు మురళీ అధ్యక్షతన గ్రామ రెవిన్యూ అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మం డలంలోని అన్ని గ్రామాలలో భూగర్భ వనరులు ,చెరువులు, కుంటలు, బోర్లు, బోరుబావులకు సంబందించి వివరాలు సేకరించే విధానంపై అవగాహన కల్పించారు. అలాగే చిన్న తరహా నీటి వనరులను జియోట్యాగింగ్ చేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉప తహసిల్దారు మస్తానయ్య, ఏఎస్ఓ భక్త వత్సలం ,ఇరిగేషన్ ఏఇ ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**విడవలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా గ్రామస్తులు కొన్ని సంవత్సరాల నుండి ఇల్లు, దుకాణాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. రెండేళ్ల నుండి ఇల్లు తొలగించడం జరుగుతుందని కోర్టు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యను కోవూరు ఎమ్మె ల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందించారు. ఇల్లు కూల్చివేత నిలిపివేసి రోడ్డుకు అవసరమైన వరకు మాత్రమే సాధారణంగా తొలగించాలని ఆదేశించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయంఎదుట కృతజ్ఞతలు తెలిపారు.

## చైర్‌పర్సన్ ,వైస్ చైర్మన్లకు రోడ్డు మార్జిన్ వ్యాపారుల వినతి



**బుచ్చి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డికి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్‌కు రోడ్డు మార్జిన్ వ్యాపారులు వినతి పత్రం సమర్పించారు. బుచ్చిరెడ్డిపాళెం రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులను మానవ తాదృ కృదంతో ఆదుకోవాలని వారు కోరారు. చెన్నూరు రోడ్డు,ముంబాయి రోడ్డు విస్తరణలో భాగంగా ఉపాధి కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 80 సంవత్సరాల నుండి మా తాతలు,తండ్రుల నుండి రోడ్డు మార్జన్‌పై వ్యాపారాలు చేసుకుంటు జీవిస్తున్నామని వారు తెలిపారు. ప్రత్యామ్నయం చూపకుండా ఉన్న పళంగా ఖాళీ చేయమంటే ఎక్కడికి వెళ్ళాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు మార్జన్ వ్యాపారస్తుల అభ్యర్ధనను సావదానంగా విన్న వారు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి సమస్యను తీసుకొని వెళతామని అన్నారు. ఈకార్యక్రమంలో 6 వవార్డు కౌన్సిలర్ షేక్ .రహమత్‌భాషా, టిడిపి నాయకులు చాందిని, స్ధానిక నాయకులున్నారు.

## ఆర్అండ్‌బిశాఖ ఇంజనీర్‌ఇన్‌చీఫ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :** కావలి ఆర్అండ్‌బి అతిధిగృహంలో ఆర్అండ్‌బిశాఖ ఇంజనీర్‌ఇన్‌చీఫ్ కె.నయిముల్లాను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, పూలబొకే అందచేశారు. గురువారం అతిధిగృహంలో ఎమ్మెల్యే ఆయనను కలిశారు. కొద్దిసేపు ముచ్చటించారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న, జరగాల్సిన నిర్మాణ కార్యక్రమాలపై చర్చించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయనను ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బిట్రగుంట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** బోగోలు మండలం,సోమేశ్వరాపురం కమ్మపాలెం నందు శ్రీ శ్రీ శ్రీ పోతురాజు స్వామీ సమేత పోలేరమ్మ తల్లి, మహాలక్ష్మి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో గురువారం కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు,పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు..అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు కావలి నియో జకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కావలి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్ కండ్లగుంట మధుబాబు నాయుడు,బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, మాజి ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు ,నేతలు కోటారెడ్డి, మధు,మాల్యాద్రి,శ్రీనివాసులు,నాగరాజు, బోగిరి ప్రభాకర్,ఎల్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండండి



**కోవూరు,ఫిబ్రవరి 13ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల్లో చదివే విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో బుధవారం రాత్రి ఆయన విద్యార్థినులతో ప్రత్యేకంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం విద్యార్థి జీవితానికి పునాది వంటిదని, ఈ సమయంలో కేవలం చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో మహిళలకు బాలికలకు మాయమాటలు చెప్పి వారిని లోబరుచుకునే వారు ఉన్నారన్నారు. ఎప్పుడు కూడా ఒకరు చెప్పే మాయమాటలను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులకు సూచించారు. మనం ఏ లక్ష్యంతో ఈ వసతి గృహంలో చేరామో ఆ లక్ష్యాన్ని నెరవేరుస్తూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మిమ్మలి అల్లరి చేస్తే వెంటనే 112 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ శాఖ మీకు రక్షణగా ఎల్లవేళలా ఉంటుందన్నారు. అదేవిధంగా సెల్‌ఫోన్‌లో మాట్లాడే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులతో తప్ప ఎవరితోనూ సెల్‌ఫోన్‌లో సంభాషించరాదన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రంగనాథ్ గౌడ్ ఇటీవల జరిగిన పలు సంఘటనలను విద్యార్థుల దృష్టికి తీసుకువచ్చి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## 15న ఆత్మకూరుకు మంత్రి 'ఆనం' రాక

**ఆత్మకూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం , ఇంటా-బయట ప్రతిచోటా శుభ్రతలతో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం 9గంటలకు ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో ని సత్రం సెంటర్ . అలఘునాధస్వామి దేవస్థానం, నందు నిర్వహించనున్న కార్యక్రమాలకు రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిపాల్గొంటారని ఆనం రామ నారాయణరెడ్డి క్యాంప్‌కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. కావున సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రంజాన్ ఏర్పాట్లుకి ఆదేశాలు



**నెల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త-వైద్యం :** పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా పరిపాలన ,అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ వక్ఫ్‌బోర్డు తరపున లేఖ రాసినట్లు ఏపీ స్టేట్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ గురువారం తెలిపారు. ఇప్పటికే వక్ఫ్‌బోర్డు కార్యాలయం నుండి రాష్ట్రంలోని ఇన్స్పెక్టర్ ఆడిటర్ వక్ఫ్‌లకు, వక్ఫ్ సంస్థల నిర్వాహకులకు రంజాన్ మాసానికి సంబంధించి ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా ఆదేశించామని ఆయన తెలిపారు. ఆరోగ్య జాగ్రత్తలు, పారిశుధ్యం, భద్రతా ప్రమాణాలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రార్ధన మందిరాల్లో తగిన నీటి సౌకర్యం కల్పించేందుకు విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూసేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఉప వాస దీక్షలు ఉండే ముస్లిం ప్రజానీకం కోసం దుకాణాలకు, కూరగాయాల మార్కెట్లకు, హోటళ్లకు లేట్‌నైట్ అనుమతులు, అలాగే తెల్లవారుజామున తెరిచేందుకు తగిన అనుమతులు ఇచ్చే విధంగా పోలీసు శాఖను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు.

## ప్రజలకు సక్రమంగా అందని రేషన్ బియ్యం



**ఉలవపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలో రేషన్ బియ్యం ప్రజలకు సక్రమంగా అందటం లేదని ప్రజలు ఒకరికి ఒకరు చెప్పుకోవడం విశేషం. మండల కేంద్రమైన ఉలవపాడులోని వడ్డెరపాలెంలో ప్రతి నెల సక్రమంగా రేషన్ బియ్యం అందటం లేదని వారు వాపోతున్నారు. ఒక్కొక్క నెలలో రేషన్ బియ్యం అందటం లేదని వారు తెలిపారు. రెవెన్యూ అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని వారు తెలిపారు. అలాగే మూడో నెంబర్ రేషన్ డీలర్ కూడా అక్కడక్కడ సరిగా ఇవ్వలేదని ఆ పరిధిలోని ప్రజలు తెలిపారు. అదేమని ప్రజలు ప్రశ్నిస్తే వేరే డీలర్ కార్డులు మేము కొట్టామని అందువలన బియ్యం మా వద్ద లేవని ఆయన తెలిపారని వారు తెలిపారు. అయితే ఆ రేషన్ షాపు పరిధిలో ఉన్న ప్రజలకు బియ్యం ఎలా వస్తాయి ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నార్ధకంగా మిగిలిపోయింది. ఏదీ ఏమైనా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇలా ఇంకా రాసుకుంటూ పోతే కుంభాల కుంభాలుగా రేషన్ షాపు డీలర్లపై ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. రేషన్ షాపుల వారితో పాటు ఎండీఎం ఆపేటర్లు కలిసి ప్రజల వద్దనే కిలో బియ్యం 15 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ఏదీ ఏమైనా ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## గిరిజన బాలికపై అఘాయిత్యం

**వెంకటాచలం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** అభం శుభం తెలియని , రెండో తరగతి చదువుతున్న గిరిజన బాలికపై అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి , గిరిజన బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని గుడ్లూరు వారి పాళెం లో గురువారం వెలుగులోకి వచ్చింది.వివరాలు 9 తేది ఆదివారం బాలికను రేగిపొళ్ళు ఆశ చూపి బాలిక సమీపంలో ఉన్న చెట్ల వద్దకు తీసుకెల్లి బాలికపై వరసగా 3 రోజుల పాటు అఘాయిత్యానికి పాల్పడ్డారని గిరిజన తల్లి,గిరిజన మహిళలు తెలిపారు.బాలిక ఆరోగ్యం క్షీణించడంతో తల్లి సమీపంలో ఉన్న మహిళలు గట్టిగా బాలికను నిలదీయడంతో అఘాయిత్యానికి పాల్పడిన ఘటన గురించి బాలిక వివరాలు తెలిపింది దీంతో బాలిక బంధువులు గురువారం పాఠశాల వద్దకి వెల్లి ఉపాధ్యాయులకు జరిగిన ఘటన గురించి వివరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.అఘాయిత్యం తెలుసుకున్న సిఐ సుబ్బారావు ఎస్సై ఆంజినేయులు వెంటనే పాఠశాల వద్దకు చేరుకుని బాలిక అఘాయిత్యానికి గల కారణాలను ఆరా తీసారు.ఉపాధ్యాయులు,విద్యార్థులతో మాట్లాడి అఘాయిత్యానికి పాల్పడిన విద్యార్థిని అదుపులోకి తీసుకొని వెంకటాచలం పోలిస్ స్టేషన్ కు తరలించి కారణాలను రాబట్టారు.బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## శ్రీలక్ష్మీ నరసింహ డైరీ ఫామ్ శంకుస్థాపన క్యాక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణం కోవూరు రోడ్డు యర్రగుంటపాలెం వద్ద నిర్వాహకులు మరిపూడిమహేంద్ర ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ నరసింహ డైరీ ఫామ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేఫశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా నిర్వాహకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ప్రారంభించే డైరీ ఫామ్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు, నాదెళ్ల వెంకటరమణయ్య, ఇతర నేతలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను సందర్శించిన నూనె



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్ధానిక వెంకటేశ్వరపురంలోని టిడ్కో గృహాలను గురువారం జనసేన పార్టీ కోర్‌కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు టిడ్కో గృహాల్లో మౌళిక వసతులను పరిశీలించటం జరిగిందన్నారు. వాటర్ ప్లాంట్,రేషన్ షాపు,డ్రైనేజీ వంటి మౌళిక వసతులను స్ధానిక ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి వీరి సమస్యలను తీసుకువెల్లి పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, రాష్ట్ర నాయకలు ఏటూరి రవికుమార్, నాయకులు గుత్తి మహేష్, రాము, మనోజ్, చంటి, మస్తాన్, రాజేష్, సుల్తాన్‌బాషా తది తరులు పాల్గొన్నారు.

## సింహపురి వాసి ప్రణతికి డాక్టరేట్ ప్రధానం



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య :** సింహపురికి చెందిన ఓ.ప్రణతికి డాక్టరేట్ ప్రధానం చేశారు. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్‌స్టటడీస్‌లో ఆచార్య సిహెచ్.బలరాములు పర్యవేక్షణలో పట్టణ ,స్ధానిక రాజకీయాల్లో మహిళల పాత్ర అనే అంశంపై ఆమే చేసిన పరిశోధణకు గానూ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్బంగా సెస్ డీన్, ఆచార్యులు , ఇతరఅద్యాపక సిబ్బంది ఆమెను అభినందించారు.

## మార్కెట్‌లోకి విడుదలైన మహీంద్రా బిఈ6,ఎక్స్‌ఈవి9 నూతన ఎలక్ట్రిక్ వాహనాలు



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య :** మహీంద్రా అండ్ మహీంద్రా సంస్ధ నుండి అత్యాధునిక టెక్నాలజీతో తయారు చేసిన నూతన ఎలక్ట్రిక్ వాహనాలు బిఈ6,ఎక్స్ ఈవి 9 ను గురువారం నగరంలోని స్ధానిక అయ్యప్పగుడి సెంటర్‌లోని మహీంద్రా షోరూం (బాలాజీ ఎజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్)లో ప్రారంభించారు. ఈ ప్రారంబోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా ఆర్‌టిఓ ఎం.బాలమురళీ ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్ కట్‌చేసి వాహనాలను మార్కెట్‌లోకి లాంఛనంగా విడదుల చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఇండియన్ టెస్లాగా పేరుగాంచిన ఈ ఎలక్ట్రిక్ వాహనాలను నెల్లూరు జిల్లాలో లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఆద్యాదునిక సాంకేతికత కలిగన ఈ వాహనాలు తక్కువ ధరల్లో లభించటం సంతోషంగా ఉందని, అలాగే ఎలక్రిక్ కావటం వలన పర్యావరనానికి ఎటువంటి నష్టం ఉండదన్నారు. బాలాజీ ఎజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్ సంస్ధ సిఈఓ అనుమకొండ నరేంద్రనాధ్ మాట్లాడుతు ఈ వాహనాల్లో అటోమేటిక్ సన్‌రూఫ్, అడాస్-2, ఇన్‌గ్లో ప్లాట్‌ఫా ం,ఎల్‌ఫిఎఫ్ బ్యాటరీ సాదర్యం ఉన్నాయన్నారు.ఒక్కసారి చార్జ్‌చేస్తే 683 కిలోమీటర్ల మైలేజీ వసు్తంని, 19 ఇన్‌ల టైర్లు ఈ వాహనాల ప్రత్యేకత అని తెలిపారు. పూర్తిస్ధాయి పనరోమా సన్‌రూఫ్ విత్ ఎల్‌ఈడి లైటింగ్, హార్మన్‌కార్డన్ సౌండ్ సిష్టమ్స్, భద్రతలో 5 స్టార్ రేటింగ్ వంటి ప్రత్యేక హంగులు ఉన్నాయన్నారు. డిఈ6 లో ఆరు వేరియంట్స, ఎక్స్ ఈవి 9ఈ నాలుగు వేరియంట్స్‌లో లబిస్ధాయని, వీటి ప్రారంభదర రూ.20 లక్షల నుండి మోడల్స్‌ను బట్టి రూ.28లక్షల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. నేటి నుండి ఈ వాహనాల బుకింగ్స్‌ను ప్రారంభిస్తున్నామని, మార్చి నెల నుండి వాహనాల డెలివరీ ఉంటుందన్నారు. జిల్లాలో వాహనాల విక్రయాలతో పాటూ నమ్మకమైన సర్వీసును సైతం తాము అందిస్తున్నామని అందరూ ఈ నూతన ఎలక్రిక్టల్ వాహనాలను ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సేల్స్ జిఎం శ్రీధర్‌బాబు, సర్వీస్ జిఎం ఉమామహేశ్వరరావు, ఫైనాన్స్ సంస్ధల ప్రతినిధులు, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్‌భీ-పడాయిభీ శిక్షణా తరగతులు



**అనంతసాగరం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**అనంతసాగరం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు రేవూరు హైస్కూల్లో గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి మాదాసు పద్మావతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల కోసం పోషణ్‌భీ-పడాయిభీ అనేకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అందులో భాగంగా 13,14,15 తేదీల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడురోజులు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నా మన్నారు. అంగన్‌వాడీకేంద్రాలకు వచ్చే పిల్లలకు వారికి అందించే ఆహారపోషణతోపాటు చదువు నేర్పించాలనేదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు సూపర్‌వైజర్ నున్నా నాగేశ్వరి, ఐసి సూపర్‌వైజర్ నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్ గౌస్‌బాషా, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే మరో ముందడుగు

- రూ.5కోట్ల నిధులతో ఉదయగిరి ప్రభుత్వడిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

- మెట్ట ప్రాంతంలో విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత, తాగునీటికి ప్రత్యేక ప్రణాళిక

- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఉదయగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరో ముందడుగు వేశారు. మొదటి అడుగు వింజమూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, చేసి వైద్యానికి మొదట ప్రాధాన్యతనిచ్చారు. రెండో అడుగుగా ఉదయగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి గురువారం ఉదయం, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక నేతలు విద్యార్థినీ, విద్యార్థులు, ఘన స్వాగతం పలికారు. అనంతరంభూమి పూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో నా దృష్టికి వచ్చిన అనేక సమస్యలను పరిష్కరించాలని ఇంకా పరిష్కరించాల్సినవి ఉన్నాయని తెలిపారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ ఉదయగిరి అభివృద్ధి ప్రజల సంక్షేమం వైపు దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నేను ఎక్కడ ఉన్నా నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నట్లు తెలియజేశారు. ఇందులో మూడు కోట్ల 50 లక్షలు భవనాలకు 75 లక్షలు పాత భనాల మరమ్మత్తులకు మరో 75 లక్షలు ల్యాబ్ టెక్నికల్ వర్క్ లాంటి వాటికి ఉపయోగించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని 30 మినరల్ వాటర్ ప్లాంట్స్‌ను అవసరమైన చోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిని కూడా త్వరలోనే ప్రారంబి.స్తామన్నారు. సీనియర్ నాయకులు, జర్నలిస్టులు పూర్తిగా సహాయ సహకారాలు అందించిఅభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. మీకు తెలిసిన విలువైన తోడ్పాటును అందించాలని తెలిపారు. మీకు తెలిపిన విలువైన సమాచారం ఇవ్వడంతో పాటు సూచనలు సలహాలు అందజేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేకంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఉదయగిరి బీజేపీ ఇన్‌చార్జ్ కదిరి రంగారావు, ఉదయగిరి జనసేన ఇన్‌ఛార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ సీహెచ్ బయన్న , ఏపీయుడబ్ల్యూఐడీసీ నెల్లూరు ఈఈ పి.సుబ్బరాయుడు, ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్‌కే రియాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ఎస్‌డీ సంధాని, మేకపాటి మాల్యాద్రి, కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాసులు, నల్లిపోగు రాజా, బొజ్జ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.